# మనం
## నల్లగొండ
## సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 6 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 7


## గురుకుల ఇంఛార్జ్ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించిన నీలరాణి



**తుంగతుర్తి, సెప్టెంబర్06(మనం న్యూస్):** తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ బాలికల గిరిజన గురుకుల పాఠశాల ఇంఛార్జ్ ప్రిన్సిపల్ గా పి. నీలారాణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సొసైటి ఆదేశాలు అమలు చేస్తూ టీచింగ్, నాన్ టీచింగ్, తల్లిదండ్రుల కమిటీల అందరి సహాయ సహాకారాలతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఆనంతరం నూతన ప్రిన్సిపల్‌ను అధ్యాపక బృందం ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్వేత, జీవిత,సరిత, కిరణమై, రజిని, భవాని, స్వరూప, రమాదవేశి, నాగరాణి, మంజుల, వసంత, లావణ్య, స్వాతి, వేణు, సలీం, వీరయ్య, వెంకటేశ్వర్లు, బిచ్యా, రవి, జోగ్యా, ప్రవళిక, పీడీ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వంలో ఆలయాలకు పూర్వ వైభవం: మంత్రి

**ఆత్మకూర్ఎస్ సెప్టెంబర్ 06 మన ం న్యూస్:** ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో ఆలయాలకు పూర్వవైభవం లభించిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నెమ్మికల్ దండుమైసమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టమహోత్సవంలో గణపతి పూజతో ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట వేడుకలు, మూడు రోజుల పాటు కొనసాగనున్న హోమ యంత్ర పూజలు, అమ్మవారి ప్రతిష్టాపన మహోత్సవాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... గత పాలకుల హయంలో దేవాలయాలు శిథిలావస్థకు చేరాయని, స్వరాష్ట్రంలో ఆలయాలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్మాణంతో పాటు అర్చకులకు దూప దీప నైవేథ్యాలతో ఆర్థికంగా భరోసా కల్పించిందని పేర్కొన్నారు. దండు మైసమ్మ ఆలయానికి కోటి రూపాలయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, లక్షల మంది భక్తులు కొంగు బంగారంగా వీరాజిల్లుతున్న అమ్మవారి విగ్రహప్రతిష్టాపన బుధవారం నుండి ప్రారంభమయ్యాయని, అదే విధంగా గణపతి హోమం నిర్వహించిన మంత్రి ఏర్పాట్లను పరిశీలించారు. మూడు రోజుల పాటు యంత్ర పూజలు, హోమాలు జరుగనున్నాయని, జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి లక్షాలాధిగా తరలిరానున్న భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారు. 8న జరిగే అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని తిలకించి ఆశీర్వధాన్ని పొందాలని సూచించారు. అమ్మవారి దీవేనలు ప్రజలపై ప్రభుత్వం పై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గొపగాని వెంకటనారాయణగౌడ్, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఎంపిపి మర్ల స్వర్ణలత, కొణతం సత్యనారాయణరెడ్డి, తుడి నర్సింహరావు, బెల్లంకొండ యాదగిరి తదితరులు పాల్గోన్నారు.



## కాంగ్రేస్‌తోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది



**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 06, మనం న్యూస్ :** ఇచ్చిన హామిలను విస్మరించి ప్రజా విశ్వాసాన్ని కొల్పోయిన బిఆర్ఎస్ బిజేపి పార్టీలకు రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని టిపిసిపి ప్రదాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి కోరారు. ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని గుజ్జ, మల్లారెడ్డిగూడెం, రాజన్నబాయి, గోల్లగూడెం, అల్లందేవిచేర్వు, సర్వేల్ గ్రామాల్లో పర్యాటించి ఇంటింటికి డిక్లరేషన్ కరపత్రాలను పంపిణి చేశారు. దారి పోడువున ప్రజా సమస్యలను పరిశిలించి ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కృష్ణారెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని అయన ఆరోపించారు. మునుగోడు ఉప ఎన్నిక ల తర్వాత నియోజక వర్గంలో 431కొట్లతో అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే పదే పదే చెబుతున్నారన్నారు. కానీ గ్రామాలలో ఎక్కడ చూసిన సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని పేర్కొన్నారు. పెండింగ్ ప్రాజేకులకు పూర్తి చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అయన అన్నారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం పెద ప్రజలను దోచి పెట్టుబడి దారులకు దారాదత్తం చేస్తుందని అయన తెలిపారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తన స్వగ్రామం పక్కనే ఉన్న ఊర్లకు రోడ్లు వేయించలేదని ఇలాంటి ఎమ్మెల్యే అవసరమా అని అన్నారు. కాంగ్రేస్ హాయంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. మునుగోడు నియోజక వర్గం సమగ్ర అభివృద్ధి చెందాలంటే కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రేస్ పార్టీ లక్ష్యమని అన్నారు. రానున్న..

2లో...

# ఓటర్ నమోదుకు సహకరించాలి

## – జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**భువనగిరి సెప్టెంబర్ 6 (మనం న్యూస్):** కొత్త ఓటరు నమోదుకు ఈనెల 19 వరకు గడువు ఉన్నందున 18 సంవత్సరములు నిండిన వారు, ఓటు హక్కు లేని వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బుధవారం నాడు ఆయన కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశమై గత వారం నుండి ఇప్పటి వరకు జరిగిన ఓటరు జాబితా సవరణ వివరాలు, బూట్ లెవల్ ఏజెంట్ల నియామకం గురించి సమీక్షించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఆగష్టు 21 తేదీ వరకు 94- భువనగిరి, 97-అలేరు అసెంబ్లీ నియోజక వర్గాల ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని, భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి 2,06,883 ఓటర్లు, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 2,20,638 ఓటర్లుగా మొత్తం 4,27,471 ఓటర్లు ఉన్నారని తెలిపారు. రెండవ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం ద్వారా ఈనెల 19 వరకు మార్పులు, చేర్పులు, తొలగింపులకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం క్రింద గత నెల 26, 27 తేదీలలో, ఈనెల 2, 3 తేదీలలో దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఫారమ్ 6,7,8 క్రింద మొత్తం 3471 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అక్టోబరు 4 వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఫామ్ 6,7,8 సంబంధించి ఈరోజు వరకు మొత్తం 21,060 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఇందులో 5695 దరఖాస్తులు ఆమోదించబడినాయని, 154 తిరస్కరించబడినాయని, 15,211 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని తెణలిపారు. ఇప్పటి వరకు మొదటి దశలో ముద్రించిన 14,750 ఓటరు కార్డులను, రెండవ దశలో ముద్రించిన 13,386 ఓటర్లు కార్డులను స్పీడ్ పోస్టు ద్వారా ఓటర్లకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మూడవ

2లో...

# కాంగ్రెస్ కార్యకర్తల సదస్సును విజయవంతం చేయండి

**నడిగుడెం సెప్టెంబర్ 06 మనం న్యూస్:** ఈనెల 9న జరిగే జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సదస్సును విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బుత్కూరి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం నాటి నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని, మోడీ ప్రభుత్వంలో అటు రాష్ట్రంలో సిఎం కేసిఆర్ తొమ్మిన్నర సంవత్సరాలుగా అధికారంలో దేశాన్ని రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని, మాయ మాటలతో ప్రజలను మోసగిస్తున్నారని అన్నారు. విద్యావైద్యం, ప్రాజెక్టులు, పరిశ్రమలు, త్రాగు,సాగునీరు అందించడంలో దేశాన్ని అగ్రభాగంలో నిలిపిన ఘనత హస్తం పార్టీదేనని గుర్తు చేశారు. దళిత బంధు గిరిజనబంధు, మైనార్టీ బంధు అంటు కోట్ల కోసం, ఓట్ల కోసం వస్తున్న బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దీంతో తెలంగాణ ఇచ్చిన సోనియగాంధీ రుణం తీర్చుకున్నవాళ్లమవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, వేపురి సుధీర్, హైమద్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఎస్ ప్రవీణ్‌ను హెచ్చరించిన దళిత విద్యావంతు వేదిక

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 06 మనం న్యూస్:** భూ ఆక్రమణదారులు, కబ్జా కోరులకు మద్దతు ఇవ్వడం బహుజన సిద్ధాంతానికి వ్యతిరేకమని, ఆర్ఎస్ ప్రవీణ్ అలాంటివారికి మద్దతు ఇవ్వడం దురదృష్టకరమని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు క డియం పరమేష్వర్, ప్రధాన కార్యదర్శి తల్లమల్ల హస్సేన్‌లు అన్నారు. బుధవారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డా. బిఆర్ అంబేద్కర్, కాన్షీరాం సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయవల్సిన ఆర్ఎస్ ప్రవీణ్ గాంధీనగర్‌కు వచ్చి వట్టె జానయ్య యాదవ్ చేస్తున్న అక్రమాలు, భూ కబ్జాలకు మద్దతు ఇవ్వడం పట్ల దళితులు ఆగ్రహంతో ఉన్నారన్నారు. జానయ్య యాదవ్‌కు అంబేద్కర్, కాన్షీరాం ఆలోచన విధానాలు తెలియవని, ఏనాడు దళిత ఉద్యమాలకు, సంఘాలకు ఆయన మద్దతు ఇవ్వలేదని విమర్శించారు. గాంధీనగర్‌లో ద ళితురాలు చెన్నమ్మ, బహుజన బిడ్డ స్వాతికి జానయ్య అన్యాయం చేశాడని గుర్తు చేశారు. క బ్జా కోరులు, గుండాయిజం చేసేవారికి బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ మద్దతు ఇవ్వవద్దని, కాదని జానయ్య యాదవ్‌కు టికెట్ ఇస్తే దళితులు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం చిప్పలపల్లి చిరంజీవి, శ్రీనివాస్, జయ శంకర్, నర్సయ్య, సందీప్, కృష్ణ, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**గరిడేపల్లి,సెప్టెంబర్6,మనంన్యూస్:** మండల పరిధిలోని గారకుండా గ్రామానికి గుగులోత్ కోటేశ్వర్‌రావు అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో రూ. 26వేల రూపాయల మంజూరైన చెక్కును గ్రామశాఖ అధ్యక్షులు మీసాల సైదానాయక్ వారి కుటుంబభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాబునాయక్, నాయకులు రవీందర్‌నాయక్, విద్యాకమిటీ చైర్మన్ కోటయ్య, రవినాయక్, శ్రీనునాయక్, నాగు, రవి, సైదా తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం



**తిరుమలగిరి సెప్టెంబర్ 06 మనం న్యూస్:** జర్నలిస్టుడే సందర్భంగా మండలంలోని పని చేస్తున్న జర్నలిస్టులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా బుధవారం విలేకరులను సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు పద్మారెడ్డి మాట్లాడుతూ.... ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా జర్నలిస్టులు పని చేస్తున్నారని, అవినీతి అక్రమాలను ఎప్పటికప్పుడు వెలికి తీస్తు ప్రజలకు తెలియజేయడంలో పాత్రికేయులు ముందుంటారని, అలాంటి వారిని ఎప్పుడు లయన్స్‌క్లబ్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, సభ్యులు సురేష్‌యాదవ్, రామచందర్‌గౌడ్, శ్రీను, పాత్రికేయులు పులిమామిడి మల్లేష్, సుధీర్‌రెడ్డి, శ్రీను, గంగాధర్, లక్ష్మణ్, రెహమాన్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి:** నిత్యం ప్రజా సమస్యలను వెలికి తీస్తు చిత్తశుద్ధితో పని చేస్తున్న జర్నలిస్టులకు పాత్రికేయ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని విశ్రాంత ఉపాధ్యాయ భవనంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి వనితా క్లబ్ అధ్యక్షుడు కేసి గుప్తజయంతి వారోత్సవాలలో భాగంగా ప్రింట్, ఎలక్ట్రానిక్‌మిడీయా జర్నలిస్టులకు సన్మానించుకోవడం జరిగిందని ఆర్యవైశ్య జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో బండారు దయాకర్, అంతయ్య, శ్రీనివాస్, సంతోష్, శ్రీను, కేదారి, జర్నలిస్టులు రవిశర్మ, నజీరొద్దీన్, యాదగిరి, వెంకటేశ్వర్లు, సుభాష్, ఎల్లయ్య, రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఓటర్ నమోదు కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

**హుజూర్‌నగర్,సెప్టెంబర్6,మనంన్యూస్:** భారతీయ ఎన్నికల సంఘం నిర్వహించే నూతన ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా 10వ వార్డు కౌన్సిలర్ గుండా ఫణికుమారి మాట్లాడుతూ... 18సంవత్సరాలు నిండి న యువతియువకులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఓటర్లు మార్పులుచేర్పులు సరి చేసుకోవాలని వార్డు ప్రజలకు సూచించారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటుహక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో జగదీశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ నాగార్జున్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర వెంకటేశ్వర్లు, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ నమోదుకు సహకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

దశలో ఉన్నటువంటి 20,477 ఓటరు కార్డులు ముద్రణలో ఉన్నాయని, రాగానే వీటిని కూడా స్పీడ్ పోస్టు ద్వారా ఓటర్లకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు వచ్చే అక్టోబరు 1 వ తేదీ వరకు 18 సంవత్సరములు నిండిన వారిని, ఓటు హక్కు లేని వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేసేందుకు కృషి చేయాలని, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకోవడానికి వెసులుబాటు కల్పించినందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కలిగించాలని కోరారు. చనిపోయిన వారు ఉంటే వారి కుటుంబ సభ్యుల నుండి దరఖాస్తు తీసుకోవడం, మరణధృవీకరణ పత్రం ద్వారా తొలగించేందుకు పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. డుప్లికేట్ ఓటు ఉంటే సంబంధిత ఓటరు వద్దకు వెళ్లి అతని నుండే దరఖాస్తు తీసుకొని తొలగించడం జరుగుతుందని తెలిపారు. ఓటు నమోదుపై ఇవిఎం, వివిప్యాట్ యంత్రాలపై అవగాహన కోసం మొబైల్ వాహనాల ద్వారా అవగాహన కలిగించడం జరుగుతున్నదని, అలాగే కలెక్టరేటు, ఆలేరు తహశీలుదారు కార్యాలయాలలో ఇవిఎం ఓటింగ్ యంత్రాల ప్రదర్శనా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన పొందాలని సూచించారు. అలాగే మున్సిపాలిటీ వార్డులలో అనౌన్సమెంట్ ద్వారా ఓటు నమోదు చేసుకోవాలని ప్రచారం చేయడం జరుగుతున్నదని తెలిపారు. బూత్ లెవల్ ఏజెంట్ల నియామం వెంటనే చేసి వివరాలు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బహుజన సమాజ్ పార్టీ నుండి బంటు రామచంద్రయ్య, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి కుర్రా వెంకటేశ్, సిపిఎం నుండి బట్టుపల్లి అనూరాధ, భారత రాష్ట్ర సమితి నుండి ఎ.వి. కిరణ్ కుమార్. కలెక్టరేటు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్‌తోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది

(మొదటిపేజీ తరువాయి)

రోజుల్లో నిరంతరం ప్రజల కోసం పాటుపడు కాంగ్రేస్ పార్టీని ప్రజలు అదరించి ఆశిర్వదించాలని కృష్ణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల నరసింహరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఏపూరి సతీష్, నాయకులు వాంకుడోతు బుజ్జి, గూడూరి వెంకట్‌రెడ్డి, వీరమల్ల స్వామి, జింకల మారయ్య, మందుగుల బాలకృష్ణ, నర్రి లింగస్వామి, చాడ శ్రీను, శేఖర్, ఎర్ర వెంకటేశ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్తిపైలో ఉచిత కన్సల్టెన్సీ

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 06 మనం న్యూస్:** డాక్టర్ ఫీజు లేకుండా పట్టణంలోని హెల్తిపై ఆసుపత్రిలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఈ నెల 10వ తేది వరకు ఉచితంగా డాక్టర్ కన్సల్టెన్సీ సేవలు అందించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా దీర్ఘకాలిక వ్యాధులు, నడుము నొప్పి, మోకాళ్ల నొప్పులు, కిడ్నీ సంబంధిత వ్యాధులు, బిపి, షుగర్, జ్వరం, ఒళ్లు నొప్పులు, ఎముకలకు సంబంధించిన వంటివి ఉచితంగా డాక్టర్ కన్సల్టెన్సీ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా



**తిరుమలగిరి సెప్టెంబర్ 06 మనం న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా అధికధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తు ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు మాట్లాడుతూ... ప్రభుత్వాలు నిరుద్యోగాలు కల్పించకుండా మాయమాటలతో మోసం చేస్తున్నారని, రోజురోజుకు నిత్యావసర ధరలు పెరుగుతున్న సర్కారులు అరికట్టడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఈ ధర్నాలో మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, లక్ష్మీబందెలా, అబ్రహం, యాకయ్య, సత్తేయ్య, రాజ్‌కూమార్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ జీవులను పట్టించుకొని ప్రభుత్వం

**ఆత్మకూర్(ఎస్), సెప్టెంబర్06(మనం న్యూస్):** బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రమజీవులను, కార్మికులను పట్టించుకోవడం లేదని వారికి ఎలాంటి సంక్షేమ పథకాలు రూపొందించలేదని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఏపూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలపై ప్రచార ఆర్భాటాలు చేస్తుందే తప్ప నిజమైన అర్హులకు వాటిని అందించడం లేదని బీఆర్ఎస్ కార్యకర్తలకే వర్తింప చేస్తున్నారని విమర్శించారు. దళితబంధు, బీసీ బంధు, గృహలక్ష్మి పథకాలను పేదలకు ఇవ్వకుండా అనర్హులకు అందజేస్తున్నారని దుయ్యబట్టారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రచారాలు చేస్తూ మళ్లీ ఎన్నికల్లో గెలవడానికి పన్నాగాలు పడుతున్నారని అనానరు. మంత్రి దత్తత తీసుకున్న గ్రామమైన ఏపూర్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, ఐఎఫ్‌టీయూ



జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, కారింగుల వెంకన్న, పార్టీ డివిజన్ నాయకులు కంచనపల్లి సైదులు, జిలేరు, మధు, ర్రయ్య, సయ్యద్, సింహాద్రి, భతర్, ముజ్జి, రవి, గోపాల్, రవి, సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

# విదేశాలకు తపాలా పార్సెల్ సర్వీసెస్ సౌకర్యం ప్రారంభం

**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్06(మనం న్యూస్):** తపాలా కార్యాలయంలో విదేశాలకు పార్సెల్ సైకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు తపాల అధికారి ఈస్ట్‌జోనల్ ఇన్‌స్పెక్టర్ గౌని సురేష్ తెలిపారు. గురువారం తపాల సిబ్బంది ఆద్వర్యంలో వినియోగదారులకు విదేశాలకు పంపే పార్శిల్స్‌పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో వినియోగదారులు విదేశాల్లో ఉండే తమ బంధువులకు, ఇతర అసవరాలకు తపాలా ద్వారా పార్సిల్ పంపుకునే వెసులు బాటును తపాల శాఖ ఈనెల 1నుంచి అమలు చేసిందన్నారు. వినియోగదారులు తమ జీఎస్టీ నెంబర్ పాన్ కార్డుతో ఎగుమతి, దిగుమతి కోడ్ రిజిస్ట్రేషన్ చేయించుకొని కరెంటు బ్యాంకు ఖాతా అనుసంధానంతో ఇంటి వెబ్ పోర్టల్ ద్వారా పార్సిల్ బుక్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. తపాలా సిబ్బంది వినయోగదారుల నుంచి పార్సిస్ తీసుకొని విదేశాల పంపిస్తారన్నారు. జిల్లా ప్రజలకు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సబ్ పోస్ట్



మాస్టర్ మరియు ఇతర తపాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంఆర్‌పీఎస్ వర్గీకరణ చేపట్టాలి

**హుజూర్‌నగర్,సెప్టెంబర్6,మనంన్యూస్:** నియోజకవర్గ ఎంఆర్‌పీఎస్, ఎంఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం పట్టణంలోని టౌన్‌హాల్ జరిగింది. ఈ సమావేశానికి ఎంఎస్పీ హుజూర్‌నగర్ ఇంఛార్జ్ బచ్చలకూరి ప్రసాద్‌మాధిగ సభాధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జ్ కొండపల్లి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... ఈనెల 18-22 వరకు జరగనున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలే చివరి సమావేశాలని ప్రచారం జరుగున్న నేపథ్యంలో కేంద్రంపై ఒత్తిడి పెంచాల్సిన



అవసరం ఏర్పడిందని అందుకు ఈనెల 9,10 తేదిలలో నియోజకవర్గం, మండల కేంద్రాలలో దీక్షలను పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు మాదాసు గోపి, మహేష్, బందారు వీరబాబు, రుద్రపంగు రమేష్, మాతంగి విజయ్, లంజపల్లి నాగరాజు, పోతుగంటి మధు, రేవూరి విజయ్, వంశీ, యాకూబ్, వేణు, గోపి, ఎంఆర్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును దుర్వినియోగం చేయొద్దు



**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 06 మనం న్యూస్:** భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును దుర్వినియోగం చేయొద్దని 34వ వార్డు కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్ అన్నారు. బుధవారం ఆ వార్డులో ప్రజలకు ఓటర్ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. మహిళలు ఓటర్ అవగాహన కల్పించే విధంగా రంగువల్లులను వేసిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు అధికారి ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ఆర్‌పిలు రోజా, అశ్విని, సక్కుబాయి, లక్ష్మీ, రాజేశ్వరీ, మంగమ్మ, అఖిల తదితరులు పాల్గోన్నారు.

# అవగాహనతోనే వ్యాధులు దూరం

– జిల్లా ప్రొగ్రాం అధికారి డా. సాహితి

**హుజూర్‌నగర్,సెప్టెంబర్6,మనంన్యూస్:** అవగాహ నతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చుని కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డా. సాహితి అన్నారు. బుధవారం పట్టణంలో దోమల నిర్మూలన చర్యలను మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుతో పరిశీలించి మాట్లాడుతూ... అవగాహనతోనే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని పరిసరాల పారిశుద్యం, ఇంటి చుట్టు పక్కల నీరునిల్వ లేకుండా చూసుకోవడం ద్వారా ప్రజలు మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చున్నారు. పరిసరాలలో నీరునిల్వలు ఉన్న ఎడల దోమల వ్యాప్తి జరిగి మలేరియా, డెంగ్యూ, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వ్యాపిస్తాయని ఇంటి చుట్టుపక్కల కుండలు, టైర్లు, జాడీలు, డిస్పోజల్ గ్లాస్ లేకుండా చూడాలని వారానికి ఒకరోజు డ్రైడే పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి పద్మ, పీహెచ్ఎన్ నూర్జహాన్‌బేగం, ఆరోగ్య కార్యకర్తలు రామకృష్ణ, మాదవి, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**తిరుమలగిరి, సెప్టెంబర్06 (మనం న్యూస్):** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూళ్లలో కృష్ణాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, శ్రీకృష్ణుని, గోపికల వేషదారణలో ఉట్లు కొట్టారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.నగేష్, ఉపాధ్యాయులు అనిత, ధనలక్ష్మి, సరస్వతి, రిషిక, కళ్యాణి, పాష, విద్యార్థులు పాల్గొన్నారు.



## నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

**గరిడేపల్లి,సెప్టెంబర్6, మనంన్యూస్:** మండల కేంద్రంలో బుధవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వం పెంచిన ధరలకు వ్యతిరేఖంగా మెయిన్ రోడ్డు పై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్కే. యాకూబ్ మాట్లాడుతూ... నిత్యావసర వస్తువులు ధరలను తగ్గించడంలో కేంద్రప్రభుత్వం విఫలమైంది, ధరలు ప్రజల నడ్డి విరిచేలా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో దోసపాటి భిక్షం, మహబూబ్ అలీ, నందిపాటి మట్యా, ఆకుల ఆరవిందు, సుధాకర్, తంబడి భిక్షం, యానాల సోమయ్య, శ్రీనివాస్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## వెనుకబడిన కుల వృత్తులకు పునర్జీవం

**తిరుమలగిరి సెప్టెంబర్ 06 మనం న్యూస్:** వెనుబడిన కుల వృత్తులకు చేయుతనిస్తు రూ. లక్షను అందిస్తు వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నా మని స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసి లబ్ధిదారులు సూమారు 300 మందికి డిడిలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... బిసిలకు చేయుత నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని సిఎం కేసిఆర్ బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు నింపుతున్నారని పేర్కోన్నారు. దళితబంధుకు ఎంపికైనవారు ఎవరు మద్యవర్తుల మాటలు నమ్మి డబ్బును ఇవ్వకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ రజాక్, పిడి కిరణ్, ఎంపిపి స్నేహలత, నాయకులు రఘునందన్‌రెడ్డి, జడ్పీటిసిలు ఎంపిపిలు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గోన్నారు.



## ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**జాజిరెడ్డిగూడెం :** తుంగతుర్తి నియోజకవర్గంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలని తుంగతుర్తి ఎంసిపిఐయూ డివిజన్ ఇంఛార్జి ఈదురు వీరపాపయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి మండలంలోని వెలుగుపల్లి నుండి కేశవపురం వెళ్లే దారిలో రోడ్డు అద్వానంగా ఉందని వెంటనే బ్రిడ్జిని నిర్మించాలన్నారు. బొల్లంపల్లి–వేల్పుచర్ల మద్య ఉన్న రోడ్డును వెంటనే డాంబర్ చేయించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నిర్మించాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు కుమార్, సరస్వతి, మంగమ్మ, భాస్కర్, సుధీర్, నర్సయ్య, వెంకన్న, బిక్షపతి, వీరన్న పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలి మృతి అత్యంత విషాదకరం

**సూర్యాపేట టౌన్ :** పెన్‌పహాడ్ మండల పరిధిలోని సింగిరెడ్డి పాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న జె కవిత బుధవారం విధి నిర్వహణలో భాగంగా పాఠశాలకు చేరుకునేందుకు ద్విచక్రవాహనంపై భర్త వెంకన్నతో పాటు ప్రయాణిస్తుండగా, పట్టణలోని వ్యవసాయమార్కెట్ జాతీయ రహదారి వద్ద రాంగ్ రూట్లో లారీ ఒక్కసారిగా ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న వారిని ఢీకొనటంతో ఉపాధ్యాయురాలు కవిత తలకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందింది. భర్త వెంకన్న తీవ్ర గాయాలు కావడంతో సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఉపాధ్యాయురాలి మృతికి టిఎస్‌యుటిఎఫ్ సంఘం జిల్లా అధ్యక్షుడు సోమయ్య ప్రగాఢ సానుభూతి తెలిపారు. విద్యాశాఖ తీసుకున్న నిర్ణయంతోనే ఈ సంఘటన జరిగిందని బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు.

# జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50% రాయితీ ఇవ్వాలి

## – కలెక్టర్ కు టీయూడబ్ల్యుజే హెచ్ 143 సంఘం ఆధ్వర్యంలో వినతి

**నల్గొండ,సెప్టెంబర్ 6 (మనం న్యూస్) :** జిల్లాలో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50% రాయితీ ఇవ్వాలని టీయూడబ్ల్యుజే హెచ్ 143 జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ కోరారు. సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్ కు వినతిపత్రం అందజేసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం తోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేర్చడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని అలాంటి జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో స్కూల్ ఫీజులను రాయితీ ఇస్తున్నప్పటికీ నల్లగొండ జిల్లాలో మాత్రం అమలు కావడంలేదని, తక్షణమే అమలయ్యేలా డీఈఓ కార్యాలయం నుంచి అన్ని పాఠశాలలకు ఆదేశాలు జారీ చేయించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ ఆర్. వి కర్ణన్ సానుకూలంగా స్పందించి డీఈఓతో మాట్లాడి సర్కులర్ జారీ చేసే విధంగా, ప్రైవేట్ పాఠశాలలకు స్పష్టమైన ఆదేశాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.



కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు గాదె రమేష్, రవిశంకర్, దండంపల్లి రవికుమార్, అంజయ్య, శ్రీనివాస్, ఉబ్బని సైదులు, లక్ష్మీనారాయణ, ఆరిఫ్, వెంకట మధు, సురేష్, భాస్కర్, శివ, ఫోటోగ్రాఫర్లు భవాని ప్రసాద్, కారింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లెంల ఏడుకొండలు ద్వితీయ కూతురు వివాహానికి హాజరైన ఎమ్మార్పీఎస్ నాయకులు



**మాడుగులపల్లి సెప్టెంబర్ 6 (మనం న్యూస్ ) :** ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లెంలో ఏడుకొండలు ద్వితీయ కూతురు వివాహ వేడుకలో హాజరై ఆశీర్వదించిన ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ , రాష్ట్ర కార్యదర్శి నూకపంగా కాశయ్య, మిర్యాలగూడ ఇన్చార్జి రామాంజి సైదులు, నాగార్జునసాగర్ నియోజకవర్గం మొండి కత్తి అశోక్ , జిల్లా నాయకులు, కందుల పెద్ద సైదులు, మాడుగుల పల్లి మండల అధ్యక్షులు దర్శనం రాంబాబు , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మర్ల చంద్రారెడ్డికి సన్మానం



**త్రిపురారం,సెప్టెంబర్ 6 మనం న్యూస్:** త్రిపురారం మండల కేంద్రంలో భజన మండలి గురూజీ రాయవరపు రామ్మూర్తి మండలంలో 15 గ్రూపులను తయారు చేయగా గ్రూప్ అధ్యక్ష కార్యదర్శులు బుధవారం త్రిపురారం మండల కేంద్రం లోని రామాలయంలో లిగురూజీకి రాయ వరపు రామ్మూర్తిలి నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డిలి తో శాలువా సన్మానం నిర్వహించారు మండలంలోని అంజనపల్లి పాల్తి తండా బెజికల్ మర్రిగూడెం ఇండ్ల కోటగుడం తదితర గ్రామాల నుంచి భక్తులు ,, భజన మండలి సభ్యులు అధిక సంఖ్య లో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారూ కార్యక్రమంలో సరిత, పార్వతమ్మ ,నాగయ్య ,సుమిత్ర ,లక్ష్మీకాంతం ,కనకమ్మ ,రమణమ్మ ,కౌసల్య ,రామ్ రెడ్డి , లచ్చయ్య ,వస్త్రం, ప్రతాప్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బందు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

**చందుర్ – సెప్టెంబర్6( మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు నేడు నిరుపేదలకు వరంగా మారాయి. ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర రావు గారు బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేసినటువంటి బీసీ బంధు చెక్కులు లిచందూరు మండల పార్టీ యువజన అధ్యక్షులు ఉజ్జిని అనిల్ రావు గారిలి సహకారంతో మొట్టమొదటిసారిగా గుండ్రపల్లి గ్రామానికి ఐదు బీసీ బందు చెక్కులు రావడం జరిగింది. వారిలో తిరుమణి విష్ణు, తిరుమణి రామకృష్ణ, పోలోజు అంజనా చారి, కొమ్మనపల్లి శీను, ఇడికూడ నరసింహ లకు చెక్కులు రావడం జరిగింది. ఈ యొక్క చెక్కులను మునుగోడు శాసనసభ్యులు గౌరవ శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు ఆ యొక్క చెక్కులను వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండ్రపల్లి గ్రామ శాఖ అధ్యక్షురాలు పెండ్యాల గీత తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

**నల్గొండ – సెప్టెంబర్ 6 (నిడమనూరు):** తెలంగాణ సాంఘిక సంక్షేమ



గురుకుల పాఠశాల నిడమనూరు నందు బుధవారం ఉత్తమ ఉపాధ్యాయురాలుగా నల్గొండ రీజియన్ నుండి ఎంపిక కాబడిన డాక్టర్ ఎస్ శివరంజని నీ పాఠశాల ప్రిన్సిపల్ అరుణ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నల్గొండ రీజియన్ పరిధిలో నిడమనూరు సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల కళాశాల అయినా మా పాఠశాల నుండి శివరంజని ఎంపిక కావడం ఆనందదాయకమని పనిచేసిన వారికి ఎక్కడైనా గుర్తింపు లభిస్తుందని వారు అన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందాలి : సిపిఎం

**దామరచర్ల :** ఈరోజు దామచర్ల మండల కేంద్రంలో స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ కార్యవర్గ సభ్యుల సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి వినోద్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రభుత్వం ఆశించిన మేరకు పేద ప్రజలకు కాకుండా బి. ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు బి ఆర్.ఎస్ పార్టీ నాయకులు మాత్రమే పంచుకోవడం జరుగుతుంది. ప్రభుత్వం ముఖ్యమైన సంక్షేమ పథకాలైన దళిత బంధువు, గృహలక్ష్మి పథకం, బిసి బందు మొదలైన సంక్షేమ పథకాలను బి.ఆర్.ఎస్ పార్టీకి సంబంధించిన నాయకులు ఈ విధంగా పంచుకోడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ విధంగా పంచుకోవడం వల్ల నిజమైన లబ్ధిదారులు అందడం లేదని దీనివల్ల ప్రభుత్వం లక్ష్యాన్ని అందుకోవడం సాధ్యం కాదని ప్రభుత్వ అధికారులు ఈ సంక్షేమ పథకాలను లబ్ధిదారులు ఎంపిక చేయడంలో నాయకులకు వత్తాసు పలకకుండా



చర్యలు తీసుకోవాలని నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధమైన రాష్ట్ర పరిపాలకులు వారి యొక్క స్వార్ధ పూరితమైన ఆలోచన విధానం ఆనాటి నైజం బ్రిటిష్ పాలను తలపించే విధంగా ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ విధంగా పరిపాలన కొనసాగితే ప్రజల వైపు నుండి ప్రత్యక్ష పోరాటాలు చేసి రానున్న ఎన్నికల్లో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాపా నాయక్ ఎర్ర నాయక్, దయానంద్, బాల సైదులు, కోటిరెడ్డి, ఖాజా మొహిద్దిన్, శ్రీను, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**మాడుగులపల్లి, సెప్టెంబర్ 6 (మనం న్యూస్) :**



మండల కేంద్రానికి చెందిన పుల్లెంల ఏడుకొండలు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కూతురి ప్రధానం వేడుకల్లో పాల్గొనీ ఆశీర్వదించిన నల్గొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సలహాదారులు పోకల రాజు, డిసిసిబి చైర్మన్ సంపత్ రెడ్డి, కందుల లక్ష్మయ్య,వనపర్తి నాగేశ్వరరావు,గాదె వివేక్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నరేందర్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, తూనం రవి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దర్శనం రాంబాబు, లక్ష్మయ్య, చెరుకుపల్లి రాజు,దాసరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ, సెప్టెంబర్ 6 (మనం న్యూస్):** వలిగొండ మండలం సుంకిశాల గ్రామంలో పొలేపల్లి రామస్వామి భార్య ఎల్లమ్మ చనిపోయినందున వారి కుటుంబా సభ్యులకు బుధవారం పైళ్ళ వెంకట్ రెడ్డి (యూఎస్ఏ) వాళ్ల అమ్మ నాన్న రమణమ్మ సత్తిరెడ్డిల జ్ఞాపకార్థం 10 వేల రూపాయలు పైల్ల రాజవర్ధన్ రెడ్డి సహకరంతో గ్రామ పెద్దలు చెర్కు శివయ్య, సర్పంచ్ మొగిలిపాక నర్సింహ్మా, వి రాజెందర్ రెడ్డి, తుమ్మల సత్యనారాయణ చేతుల మీదుగా అందివ్వడం జరిగింది.

## జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 6 మనం న్యూస్.** శ్రీ వేమూరి అభిరామేశ్వరరావు ఆదర్శ ఉన్నత పాఠశాల నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ నందు గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న తావూరియా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులు అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానాచార్యులు శేషు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నందుకు శుభాభివందనాలు తెలుపుతూ అవార్డు ఇవ్వడం ద్వారా బాధ్యతలు మరింత పెరిగాయని తెలిపారు. ఈ



కార్యక్రమంలో బి రవికుమార్ నాగ పద్మ రవీందర్ కుమార్ రమణ స్పందన కోటేశ్వరి కృష్ణవేణి శకుంతల చమన్ లాల్ రవి ధనలక్ష్మి లక్ష్మి అజ్మత్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థినీల ఆత్మహత్య లపై సమగ్ర విచారణ జరిపించాలి

**దామరచర్ల :** భారత విద్యార్థి ఫెడరేషన్ దామరచర్ల కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా పట్టణ కేంద్రంలో ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థినుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ దామరచర్ల మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ర్యాలీతోపాటు జాతీయ రహదారిపై అనంతరం రాస్తారోకో చేయడం జరిగింది. ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ మాట్లాడుతూ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న శివాని మనిషా ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. ఇంస్టాగ్రామ్ లో అశ్లీల కరమైన ఫోటోలు మార్ఫింగ్ చేసి 15 లక్షల రూపాయలు ఇవ్వాలంటూ బ్లాక్మెయిలింగ్ చేసిన వారిపై సమగ్ర విచారణ చేపట్టి విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ కేంద్రాలకు ఉన్నత చదువుల కోసం వచ్చి బాగా చదువుకొని తన కూతుర్లు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశిస్తున్న తల్లిదండ్రులకు శవాల రూపం లో ఇంటికి వెళ్లడం దుర్మార్గం పాలక ప్రభుత్వాలు విద్యార్థినిలకు మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని



లిపోలీసువారి షీ టీమ్ లు ప్రచారం లో పుల్ రక్షణ నిల్ అన్నట్టు వుందిలి .ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మరియు ఉమెన్స్ డిగ్రీ కళాశాల మరియు పట్టణ కేంద్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ బాలికల కళాశాలల చుట్టూ పోలీసు వారి పెట్రోలింగ్ పెంచాలని సమాజంలో విద్యార్థినీలు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై దాడులపై సెమినార్ రూపంలో విద్యార్థులను చైతన్య పరచడంలో షీటీమ్ లు సరైన పాత్ర పోషించడం లేదని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. పోలీస్ యంత్రానికి తక్షణమే స్పందించి ఈ ఘటనపై సమస్యల విచారణ జరిపి జిల్లాలో మళ్లీ ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశోక్ మనోహర్ శీను చంటి మహేష్ మల్లేశ్వరి శ్రీహర్షిని శిరీష మాధవి అనిత ఉమా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరిక

## -పార్టీ కండువా కాపీ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

**మోత్కూర్:** మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన రజక సంఘసభ్యులు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో సబ్బండ వర్గాలకు సమ న్యాయం ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లనే సాధ్యం అవుతుందని మిగతా ఏపార్టీ నాయకుని తరం కాదని అన్నారు.పార్టీ లో చేరిన వారిలో సంఘ కార్యదర్శి బొడ్డుపల్లి సర్వయ్య సంఘ ఉపాధ్యక్షుడు కూసంపల్లి పెద్ద నర్సయ్య , సభ్యులు బొడ్డుపల్లి యాకయ్య , కూసంపల్లి యాకయ్య వెలిమినేటి సంతోష్, కూసంపల్లి ఉపేందర్ ఆమనగంటి సాయి తదితరులు ఉన్నారు కాగా రెండు రోజుల క్రితమే ఎమ్మెల్యే గారు రెండు కోట్ల విలువ చేసే దోభీఘాట్ పనులకు శంకుస్థాపన చేయడంతో ఇందుకు కృతజ్ఞతాపూర్వకంగా రజక సంఘ ప్రధాన నాయకులు కలిశారు కుల దైవం మైన ఉప్పలమ్మ గుడి చిన్న చిన్న మరమ్మతులకు గురి కాగా



ఆ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా వారు స్పందించి వెంటనే మరమ్మతుల నిమిత్తం 25,000 రూపాయలను విరాళంగా అందించారు.ఎమ్మెల్యే ను కలిసిన వారిలో సీనియర్ నాయకులు మర్రి అనిల్ కుమార్ , కూసంపల్లి నర్సయ్య ,బొడ్డుపల్లి లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలో పాల్గొన్నా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**మునుగోడు సెప్టెంబర్ 06(మనం న్యూస్)** :మండల కేంద్రంలోని బుధవారం రోజున శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరై ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సంతోషంగా ఉండాలని ప్రతి ఒక్క పండుగను ఘనంగా జరుపుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటీ స్వామి యాదవ్ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ ఈధా నిర్మల శరత్ బాబు, జూనియర్ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు సాగర్ల లింగస్వామి,



ఎస్ఐ వెంకటేశ్వర్లు, చాపల శ్రీను, రావిరాల కుమారస్వామి, మండల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేసిన పడాల శ్రీనివాస్

**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 6 (మనం న్యూస్):** ఆత్మకూరు(ఎం) మండలంలోని పల్లెర్ల గ్రామంలో నిరుపేద కుటుంబమైన సంగపాక పద్మ భర్త సంగపాక శ్రీరాములు అనారోగ్య కారణంగా మృతి చెందారు. వీరి కుటుంబానికి బీజేపి రాష్ట్ర నాయకులు ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ సహకారంతో 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు పొడుగు వెంకటేశం, బూతు అధ్యక్షులు ఎదుల్లా మల్లారెడ్డి, లోడి బద్రి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు సోలిపురం నర్సింహ్మారెడ్డి, బీజేవైఎం మండల



ఉపాధ్యక్షుడు లోడి మణికాంత్, బీజేపీ సీనియర్ నాయకులు వెంకన్న, చంద్రయ్య, యాదగిరి, గణేష్ శేఖర్ మధు, నవీన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీల రిజర్వేషన్ కోటాను మరో 20 శాతం పెంచాలి..!

**- దేశంలోని ఇతర వెనుక బడిన కులాలకు రిజర్వేషన్ వర్తింపే లక్ష్యం..!**
**-రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్**



**మిర్యాలగూడ సెప్టెంబర్ 06 (మనం న్యూస్) :** దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కొంత మంది వ్యక్తుల వద్దనే సంపద కేంద్రీకృతమై ఉపాధి అవకాశాలు లేక మరోవైపు రిజర్వేషన్ లేని కారణంగా సంక్షేమ ఫలాలు అందక పేద వర్గాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న 50 శాతం రిజర్వేషన్ను మరో 20 శాతం పెంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు. ఇదే విషయమై బుధవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసింద్రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 18 నుంచి 22 వరకు పార్లమెంట్ మీటింగ్లు ఉన్నందున ఓబీసీ కోటా రిజర్వేషన్ పెంపుపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేసింద్రు. దేశంలో ఇతర వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తుండగా పార్లమెంట్ ఈ అంశంపై సరైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు,గుండెబోయిన నాగేశ్వరావు ,జానపాటి రవి, గూడపూరి సత్యనారాయణ, నాగేశ్వరరావు, సంజీవ్, సతీష్ ఉన్నారు.

# మొలకచర్ల లో ఘనంగా బొడ్రాయి పండుగ



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 6, (మనం న్యూస్ ):**అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని మొ ల్కచర్ల గ్రామపంచాయతీ యందు బొడ్రాయి పండుగ ను బుధవారం ఘనంగా నిర్వహించినా రు. ఈ సందర్భంగా గ్రామం లో ని మహిళలు బోనాలు సమర్పించినారు.సమృద్ధిగా వర్షాలు కురవాలని పాడిపంటలు మంచిగా ఉండాలని గ్రామంలోని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని ఊరి దేవతలకు బోనం సమర్పించి పూజించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పేరుమాళ్ళ శ్రీనివాస్,ఉప సర్పంచ్ దైదా వెంకయ్య,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీసుమన్,గ్రామ పెద్దలు,వివిధ హోదాలు నిర్వహించిన ప్రజాప్రతినిధులు గ్రామ ముఖ్య నాయకులు యువకులు ప్రజలు మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**చింతపల్లి సెప్టెంబర్ 6 (మనం న్యూస్ ):** కృష్ణాష్టమి వేడుకలను సందర్భంగా చింతపల్లి మండలం



వెంకటేశ్వరనగర్ (మాల్) శాంతినికేతన్ హైస్కూల్లో విద్యార్థులు బుధవారం ఘనంగా సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుని వేషాదరణతో పాటు గోపికల అవతారంలో సూపర్లను ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులు ఉట్లు కొట్టే కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ మన్సూర్ ఖాన్, ప్రధానోపాధ్యాయులు బోదాసు శ్రీనివాస్ , పాఠశాల యజమాని అంగిరేకుల గోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు

**– జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు**

**భువనగిరి, సెప్టెంబర్ 6 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జిల్లాలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పకడ్బందీగా అమలు జరుగుతున్నాయని జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టరు ఎ.భాస్కరరావు తెలిపారు.బుధవారం నాడు వివిధ రాష్ట్రాల నుండి కేంద్ర ప్రభుత్వానికి చెందిన 35 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల బృందం భారత దర్శన్ కార్యక్రమంలో జిల్లాల సందర్శనలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ను సందర్శించింది. ఈ సందర్భంగా సమావేశ మందిరంలో వారికి అడిషనల్ రెవిన్యూ కలెక్టరు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలును వివరించారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అధికారులు క్షేత్రస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారని, తరచూ సమీక్షా సమావేశాల ద్వారా ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ధరణి పోర్టల్ ద్వారా వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ధరణి రాకముందు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో రిజిస్ట్రేషన్స్ జరిగేవని, తరువాత మ్యుటేషన్స్ కోసం రెవిన్యూ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగేవారని, ఆ కష్టాలు తొలగిస్తూ తహశీలుదారులనే సబ్ రిజిస్ట్రార్లుగా చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒకే చోట రిజిస్ట్రేషన్స్, మ్యుటేషన్ పనులను, డిజిటల్ పాస్ బుక్ అందించడం జరుగుతున్నదని, తద్వారా సమయభారం తగ్గుతుందని, రైతులు కోరుకున్న సమయంలో కోరుకున్న రోజున వారే నిర్దేశించుకొని అదే రోజు ధరణి ఆన్లైన్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చునని తెలిపారు. దీర్ఘకాలిక భూసమస్యలకు పరిష్కారం కోసం, పూర్తి పారదర్శకతతో క్రయ విక్రయాలు జరిగేలా ధరణి రూపొందించబడిందని, గతంలో జరిగిన తప్పులకు సవరణ చేసుకోవడాని రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల మాడ్యూల్స్ ధరణిలో పొందుపరచడం జరిగిందని తెలిపారు. అలాగే దళారీ వ్యవస్థలో పడకుండా రైతులు తాము పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నదని, కొనుగోలు అనంతరం సకాలంలో రైతుల అకౌంట్లోనే నేరుగా డబ్బు జమ చేయడం జరుగుతున్నట్లు వివరించారు. అంతే కాకుండా రైతులకు రైతుబంధు పథకాన్ని అమలు చేస్తూ ఎకరానికి 5 వేలు చొప్పున ప్రతి సంవత్సరం రెండు సార్లు పంట పెట్టుబడి సహాయం క్రింద అందిస్తున్న తీరును వివరించారు. రైతు మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా దెబ్బతినకుండా వారికి మనోధైర్యం కలిగిస్తూ రైతుబీమా పథకాన్ని అందిస్తున్నదని, 5 లక్షల రూపాయలు వారి నామినీ ఎకౌంట్లో పది రోజులలోపు జమచేయడం



జరుగుతుందని, సంబంధిత బీమా ప్రీమియం ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. పారదర్శకంగా, సులభంగా, వేగంగా ప్రజలకు కావలసిన ప్రభుత్వ అన్ని విభాగాల సేవలను ఒకే వేదిక ద్వారా ఆన్లైన్ దరఖాస్తులు, తిరిగి మంజూరు అయిన ధృవీకరణ పత్రాలను ప్రజలకు సకాలంలో సత్వరంగా అందించేందుకు మీ సేవా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, జిల్లాలో 71 మీ సేవా కేంద్రాలు పనిచేస్తున్నాయని, ప్రతి మండలంలో, అంతే కాకుండా మేజర్ గ్రామ పంచాయితీలలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కేంద్రాల ద్వారా ప్రజలకు కుల, ఆదాయ, ఉద్యోగ, సదరన్, ఆధార్, సంక్షేమ పథకాలు తదితర శాఖల అనుసంధానంతో విస్తృత సేవలు అందించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఎం సి హెచ్ ఆర్ డి ఫ్యాకల్టీ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బీసీ బంధు పథకం కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

**– సబ్బండ వర్గాల అభివృద్దే సీఎం కేసీఆర్ లక్ష్యం**

**– కుల వృత్తులపై ఆధారపడిన వారి చేయూతకు లక్ష రూపాయలు**

**మోత్కూర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతూ ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకాన్ని బుధవారం తిరుమలగిరి కేంద్రంలో ఎమ్మెల్యే నివాసంలో మోత్కూర్ మండలంలోని వెనుకబడిన కులాలు/కుల వృత్తులకు సంబంధించిన 30 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 1,00,000/- (ఒక లక్ష) రూపాయల చెక్కులను తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం ఆలోచించే నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు బిసి సోదరులు ముఖ్యమంత్రికి తోడుగా ఉండాలని కోరారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి,మాజీ మార్కెట్ చైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ తీపి రెడ్డి మేఘ రెడ్డి రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొండ సోమలు వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రాంపాక నాగయ్య



కౌన్సిలర్ పరుగుల వెంకన్న వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# భార్యను కాపురానికి పంపడం లేదని అత్తను గొడ్డలితో నరికిన అల్లుడు

**–పోలీసుల అదుపులో నిందితుడు**

**మోత్కూర్ :** భార్యను కాపురానికి పంపడం లేదని అల్లుడు అత్తపై గొడ్డలితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉంది. ఈ సంఘటన మోత్కూర్ మండలం రాగిబావి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... రాగిబావి గ్రామానికి చెందిన జక్కుల పెంటయ్య, పిచ్చమ్మలకు ఒక కొడుకు, ముగ్గురు కూతుళ్లు. చిన్న కూతురు వరమ్మను రామన్నపేట మండలం ఎన్నారం గ్రామానికి చెందిన నూక రమేష్ కు ఇచ్చి సుమారు 12 ఏళ్ల క్రితం వివాహం చేశారు. వారికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు. కాగా రమేష్ బతుకుదెరువు కోసం భార్యాపిల్లలతో హైదరాబాద్ లో ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో సుమారు 20 రోజుల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ జరిగి రమేష్ భార్య వరమ్మను కొట్టాడు. దీంతో వరమ్మ తల్లిగారి ఊరు రాగిబావికి వచ్చింది. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టడంతో పెద్ద మనుషులు భార్యాభర్తలిద్దరికి సర్దిచెప్పి నాలుగైదు రోజులు పోయాక వరమ్మ హైదరాబాద్ వస్తుందని చెప్పడంతో రమేష్ వెళ్లిపోయాడు. భార్య తిరిగి రాకపోవడంతో అత్త పిచ్చమ్మనే తన భార్యను పంపడం లేదని అల్లుడు రమేష్ మంగళవారం అర్ధరాత్రి మద్యం సేవించి గ్రామానికి వచ్చాడు. మంచంలో నిద్రిస్తున్న అత్త పిచ్చమ్మపై గొడ్డలితో దాడి చేసి తలపై నరికాడు. తీవ్ర రక్తస్రావంతో ఆమె కేకలు వేయడంతో కుటుంబ సభ్యులు, ఇరుగు పొరుగు మేల్కొనడంతో రమేష్ అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన పిచ్చమ్మను కుటుంబ సభ్యులు చికిత్స కోసం 108లో భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి హైదరాబాద్ మేడిపల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అపస్మారకస్థితిలో ఉన్న ఆమె పరిస్థితి విషమంగానే ఉన్నట్లు తెలిసింది. గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చి గ్రామంలో రమేష్ కోసం గాలించగా ఓ



ఇంటి వద్ద దాక్కున్న అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మోత్కూరు ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సిబ్బందితో సంఘటనా స్థలాన్ని సందర్శించి నిందితుడు రమేష్ ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించినట్టు తెలిసింది.

# బాధితులకు బంగారు ఆభరణాలు అప్పగించిన ఎస్సై సతీష్ రెడ్డి



**చింతపల్లి సెప్టెంబరు ఆరు (మనం న్యూస్):** చింతపల్లి మండల కేంద్రానికి చెందిన సౌమ్య అనే మహిళ తన బంగారు ఉంగరాలు, కాళ్ల పట్టీలను జువెలరీ షాపులో మెరుగు పట్టించడానికి వెళ్లి తన ఆభరణాలను పోగొట్టుకుంది. అదే సమయంలో స్థానిక బజరంగ్దళ్ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహిస్తూ దారిలో దొరికిన బంగారు ఆభరణాలు ఉన్న కవర్ ను పోలీసులకు అప్పగించారు. విషయం తెలుసుకున్న బాధితురాలు సౌమ్య పోలీస్ స్టేషన్కు వెళ్లి తన ఆభరణాలు పోయాయని తెలియజేసింది. దాంతో ఎస్సై సతీష్ రెడ్డి వెంటనే బజరంగ్దళ్ కార్యకర్తలను పిలిపించి, ఆ వస్తువు అప్పగించిన వారిని శాలువాలతో సత్కరించారు. అనంతరం బాధితురాలు సౌమ్యకు తాను పోగొట్టుకున్న బంగారు ఉంగరాలు, కాళ్ళ పట్టీలను అందజేశారు. తన ఆభరణాలను తనకి ఇప్పించినందుకు ఎస్సై సతీష్ రెడ్డికి సౌమ్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రారెడ్డి హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్ మండల అధ్యక్షుడు సోమరాజు ప్రదీప్ కుమార్, కుందేళ్ళ వెంకటేష్ , కుందేళ్ళ చెన్నయ, అభినవ్, వినోద్, ఆంజనేయులు, రాజు, నాగరాజు, సుదర్శన్, చింటూ, శివ, పాల్గొన్నారు .

# నిర్లక్ష్యంతో నీరు వృధా చేస్తే భవిష్యత్తు అంధకారమే



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 6 మనం న్యూస్:** నేటి సమాజం నిర్లక్ష్యంతో నీటిని వృధా చేయటం జరుగుతుందని నీటిని తెలివితో, బాధ్యతతో వినియోగించడం వల్ల నీరు వృధా కాకుండా తగ్గించవచ్చని నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ డైరెక్టర్ ఆర్ తంగమణి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నీటి పరిరక్షణకు సంబంధించి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపి చైతన్య పరిచే ఉద్దేశంతో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులకు కేంద్ర జల వనరుల కమిషన్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా చిత్రలేఖన పోటీలు నిర్వహించారు ఆ తరువాత బుధవారం గురుకుల పాఠశాల విద్యార్థులతో నీటి పరిరక్షణకు సంబంధించి నందికొండ మున్సిపాలిటీలో ప్లకార్డులతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలలో నీటి పరిరక్షణ గురించి అవగాహన కల్పించడమేనని అన్నారు. అదేవిధంగా మంగళవారం నిర్వహించిన నీటి పరిరక్షణ అనే అంశం మీద చిత్రలేఖన పోటీలో గెలుపొందిన విద్యార్థులను రెండు గ్రూపులుగా విభజించి బహుమతిని ప్రధానం జరిగింది .ఇందులో గ్రూప్ 1 విభాగంలో మొదటి బహుమతి కే శివ, 1000 రూపాయలు, రెండవ బహుమతి హర్ష, 750 రూపాయలు మూడవ బహుమతి తరుణ్,500 రూపాయలతో విజయం సాధించగా. కన్సోలేషన్ బహుమతి కింద యామిని,రాకేష్, ఒక్కొక్కరికి 250 రూపాయలు అందివ్వడం జరిగింది. అదేవిధంగా గ్రూప్-2 విభాగంలో ఎం శివకుమార్ 1000 రూపాయలు, రెండవ బహుమతి వి వరుణ్ ప్రభుత్వ హైస్కూల్ 750 రూపాయలు, మూడో బహుమతి ఎస్ నవీన్ 500 రూపాయలు గెలుపొందగా, కన్సోలేషన్ బహుమతి కింద పి మనోహర్, బి శివరామ కృష్ణ ఒక్కరికి 250 రూపాయలు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిబాపూలే పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ నాగేశ్వరరావు ,ప్రిన్సిపాల్ రజనీకాంత్, డైరెక్టర్లు రమేష్ కుమార్, శ్రీనివాస్ బైరి, డిప్యూటీ డైరెక్టర్లు డి ఎస్ ప్రసాద్, కార్తీక్, కార్యాలయ సిబ్బంది సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరిన సామాజిక కార్యకర్త మునీర్ మరియు 200 మంది కార్యకర్తలు

**కోదాడ,సెప్టెంబర్ 06మనం న్యూస్:**బీఆర్ఎస్ తోనే పేద ప్రజలకు మేలు జరుగుతుంది అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త మునీర్ మరియు 200 యువకులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే క్యాప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలోకి చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యువకులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుంది అని ఆయన అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని ఆయన తెలిపారు.గులాబీ జెండాతో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నరు అని ఆయన అన్నారు.సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు,రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు.బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షలు అందజేస్తున్నామని అన్నారు.సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు.బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన.నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని అన్నారు.కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని అన్నారు.రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కూడా బీఆర్ ఎస్ లోకి భారీగా వలసలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ,నిబద్ధతతో పనిచేసి కోదాడ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని



ఆయన కోరారు. పార్టీలో చేరిన వారు నజీర్, వినోద్, సాయి, అంజి,నారాయణ యువ నాయకులు షేక్ మునీర్ తో పాటు 200 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు తోగారు రమేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కట్ట సతీష్, స్థానిక కౌన్సిలర్ జ్యోతి శ్రీనివాస యాదవ్,టిఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తుల ఉపేందర్, పట్టణ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కుల వత్తుల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.




**మునుగోడు సెప్టెంబర్ 06(మనం న్యూస్):** మునుగోడు నియోజకవర్గం చండూరులోని స్థానిక ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ బిసి కులవృత్తుల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై బీసీ బందు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బీసీ బంద్ పథకం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ కులవృత్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్ని రకాల కులాలకు ప్రభుత్వ పథకాలు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అని అన్నారు బీసీ బందు చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్నాటి వెంకటేశం, ఎంపీపీ పల్లె రవి కళ్యాణి, కర్నాటీ స్వామి యాదవ్, మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, మండలాధ్యక్షుడు బొమ్మరగోని వెంకన్న, భూతరాజు దశరథ, ఎఫ్ ఎస్ సి చైర్మన్ కోడి సుష్మ వెంకన్న, అన్నపర్తి శేఖర్, కోడి వెంకన్న, చిలుకూరి రాధిక శ్రీనివాసు,కొన్ రెడ్డి యాదయ్య, మోగిదాల వెంకన్న, నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య సమక్షంలో సీఎం కెసిఆర్ దత్తత గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు

**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 6 (మనం న్యూస్):** ఆత్మకూరు మండలం సింగారం, మురిపిరాల గ్రామం నుండి ,తుర్కపల్లి మండలం సీఎం కేసీఆర్ దత్తత గ్రామం వాసాలమర్రి నుండి సుమారు 300 మంది బిఅరెస్, బీజేపీ పార్టీల నుండి టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ లోకి చేరినవారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో, ఆలేరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి చెందుతాయని, అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లోకి చేరుతున్నామని, ప్రతి ఒక్కరం సైనికుల్లా లాగా పనిచేసి బీర్ల ఐలయ్యను ఆలేరు ఎమ్మెల్యే గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 6 (మనం న్యూస్):** ఆత్మకూరు మండలం బిఆర్ఎస్ అధికార ప్రతినిధి కోతోజు యశ్వంత్ తల్లి రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. వారిని బుధవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ అనుభూతిని తెలియజేశారు. వీరి వెంట మండల పార్టీ ప్రెసిడెంట్ స్థానిక సర్పంచ్ ఉప్పలయ్య మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఇద్దరు విద్యార్థినిలు మృతి

- శోకసంద్రంలో ఇరువురి కుటుంబాలు
- విద్యార్థినిల మృతి పై పలు అనుమానాలు
- పలు కోనల్లో విచారణ చేపడుతున్న పోలీసులు

**నల్లగొండ- సెప్టెంబర్ 6 (మనం ప్రతినిధి ) :** జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల వెనకాల రాజీవ్ పార్కులు మంగళవారం గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఇద్దరు డిగ్రీ విద్యార్థులు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్ పల్లి మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన ఎనగతుల మనిషా (20) అదే మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన దంతరబోయిన శివాని (20) నలగొండలోని మహిళా డిగ్రీ కళాశాలలో బిజడ్సీ సెకండ్ ఇయర్ చదువుతున్నారు. ఇద్దరూ నార్కట్పల్లి లోని ఓ ఒక కాలేజ్ లో కలిసి ఇంటర్మీడియట్ చదువుతూ ఇద్దరు స్నేహితులు కాగా ఇద్దరికీ నల్లగొండలోని మహిళా డిగ్రీ కళాశాలలోనే డిగ్రీ సీటు లభించడంతో అదే స్నేహాన్ని కొనసాగిస్తూ ఇరువురు కలిసి నల్లగొండలోని ఓ హాస్టల్ లో ఉంటూ విద్యనభ్యసిస్తున్నారు.అయితే గత 20 రోజుల క్రితం ఇరువురు కలిసి హాస్టల్ నుంచి ఇంటికి వెళ్లిపోయారు. కళాశాలలో పరీక్షలు ఉండడంతో ఇరువురు కలిసి మంగళవారం ఇంటి వద్ద నుంచి నల్లగొండకు వచ్చారు.నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల వెనకాల ఉన్న రాజీవ్ పార్క్ వద్దకు వెళ్లి ఇరువురు కలిసి గడ్డి మందు సేవించారు. పార్కు బయటకు వచ్చి ఇద్దరు స్పృహ తప్పి పడిపోవడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరూ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున ఆసుపత్రిలో మృతి చెందారు. ఉన్నత విద్యాభ్యాసం చదువుతున్న తమ పిల్లలు ఉన్నతంగా ఎదుగుతారని ఆశించిన తరుణంలో ఆత్మహత్యకు పాల్పడడం ఆ కుటుంబాలను కలిచి వేసింది. కుటుంబ సభ్యుల రోదనలతో ఆసుపత్రి ప్రాంగణమంతా శోక సంద్రంలో మునిగిపోయింది. లివిద్యార్థినుల మృతిపై పలు అనుమానాలు. డిగ్రీ విద్యార్థినిలు ఇద్దరు ఆత్మహత్య చేసుకోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మనిషా, శివాని ఇద్దరు స్నేహితులుగా ఉండడంతో పాటు గత నాలుగేళ్లుగా ఒకే కళాశాలలో చదువుతూ అన్యోన్యంగా ఉంటూ విద్యాభ్యాసం సాగిస్తున్నారు. అయితే ఇద్దరు కలిసి ప్రణాళిక ప్రకారమే ఆత్మహత్య చేసుకునేందుకు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇంస్టాగ్రామ్ లో కూడా ఇద్దరూ ముందస్తుగా గానే ఆత్మహత్య చేసుకునేందుకు వారి చాటింగ్ ద్వారా పోలీసులు గుర్తించారు. శివాని ఓ ఫర్టిలైజర్ షాపు వద్దకు వెళ్లి గడ్డి మందు ఇవ్వమని అడగగా అమ్మనని చెప్పడంతో మా అమ్మ ఇమ్మంటుందని మనిషా కు ఫోన్ చేసి తల్లి బిడ్డల్లాగా ఫోన్ మాట్లాడుకోవడంతో ఆ షాపు యజమాని నమ్మి మందు విక్రయించినట్లు తెలిసింది. చాటింగ్ లో కూడా తెల్లవారు జాముని ఇద్దరు మెసేజ్ చేసుకుని ఇంత పొద్దుగాల షాపులు తీయరు కదా అని ఆలోచించి షాపులు తీసిన తర్వాత మందు కొనుగోలు చేసి ఆత్మహత్యాయత్నం చేసుకున్నట్లు తెలిసింది. ఇద్దరు విద్యార్థినిలు మృతిపై పోలీసులు పలుకోనాల్లో విచారిస్తున్నారు.







## గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండండి: సర్పంచ్

**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 6 (మనం న్యూస్):** తుక్కాపురం గ్రామంలో ఒక వ్యక్తి బాబా వేషయంలో ఇంటి ముందుకి వచ్చి మీ ఇంట్లో ఒకరికి ప్రాణ గండం ఉంది అని చెప్పగానే ఇంట్లో వాళ్ళు బయపడి లోపలికి పిలిచారు. వాల్ల చేతిలో పసుపు మరియు బొట్టు పెట్టి వారికి మాయ మాటలు చెప్పి 25000 వేల రూపాయలు, ముగ్గురి పుస్తెల తాడులు తీసుకొని వెళ్లిపోయాడు. వారికి స్పృహ లేకపోవడంతో ఎం జరుగుతుందో గ్రహించ లేక పోయారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పెద్దలు యువకులు, గ్రామస్తులు గ్రామంలోకి కొత్త వ్యక్తులు వస్తే జాగ్రత్తగా ఉండాలని ప్రజలకి వివరించి అప్రమత్తం చెయ్యాలని సూచించారు. ఇలాంటి ఘటన తుక్కుపురం గ్రామంలో ఒక కుటుంబంలో జరుగిందని తెలిపారు.